**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.29.06-2018.**

## <u>లారీతో మోటారు కారును ఢీకొట్టిన కేసుల్లో నిందితుడికి జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.308/2018, సెక్షన్ 279 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన మంగళగిరి చిన్నకాకానికి చెందిన బల్లా గణేష్(53)కు ది.29.06.2018న 1వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున రూ.1,000/-ల జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ది.23.06.2018న సత్యన్నారాణపురం, రైతుబజార్ సమీపంలో రాంగ్ రూట్‌లో బల్లా గణేష్ లారీని నడుపుతూ ఆగి ఉన్న కారును వెనుకవైపు నుండి ఢీకొట్టి ప్రమాదానికి కారకుడైనాడు.

జరిగిన ప్రమాదం గురించి బాధితురాలు సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా పై నిందితుడి ది.29.06.2018న 1వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున రూ.1,000/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---